
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
భద్రాద్రి కొత్తగూడెం
1
బుధవారం, 1 మే 2024



7 నుంచి సినీ హీరో
వెంకటేశ్ ప్రచారం



ఖమ్మం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి తరఫున సినీహీరో దగ్గుబాటి వెంకటేష్ ప్రచారం నిర్వహించనున్నారు. మే 7 నుంచి ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. రఘురాంరెడ్డికి వెంకటేష్ స్వయాన వియ్యంకుడు అవుతారు. ఉమ్మడి రాష్ట్రంలో తన తండ్రి రామానాయుడు టీడీపీ తరఫున ఎంపీగా పోటీ చేసినప్పుడు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆ తర్వాత రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఇటీవల హైదరాబాద్‌లో క్రికెట్ మ్యాచ్ సందర్భంగా సీఎంతో కలిసి మెరిసారు.



కొత్తగూడెంలో మంగళవారం రాత్రి రోడ్‌షోలో మాట్లాడుతున్న కేసీఆర్. పక్కన ఖమ్మం, మహబూబాబాద్ అభ్యర్థులు నామా, కవిత

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే...

- గోదావరి నీటిని ఇతర రాష్ట్రాలకు తీసుకెళ్లేందుకు మోదీ కుట్ర
- నిధులు, గోదావరి నీళ్లు రావాలంటే బీఆర్ఎస్ గెలవాలి
- ఉమ్మడి ఖమ్మం జిల్లా కోసమే 'సీతారామ' ప్రాజెక్టు నిర్మించాం
- బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్
- కొత్తగూడెంలో రోడ్‌షో.. కార్నర్ మీటింగ్

2



కూసుమంచిలో రోడ్‌షోలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి, పక్కన అభ్యర్థి రఘురాంరెడ్డి, ఎంపీ, రేణుక, మంత్రి పొంగులేటి

పచ్చి అబద్ధాల కోరు కేసీఆర్

- 100 రోజుల్లోనే ఐదు హామీలు అమలు చేశాం
- పదేళ్లు పరిపాలించి ఒక్క హామీనీ అమలు చేయలే
- ఎన్నికల అనంతరం కచ్చితంగా అన్ని గ్యారెంటీల అమలు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ధ్వజం
- ప్రజాసంక్షేమం కోసం కాంగ్రెస్‌ను గెలిపించుకుందాం: పొంగులేటి

2

కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని

2

ఎండలు భగ భగ

నాగులవంచలో 44.9 డిగ్రీలు,
ఏడూళ్ల బయ్యారంలో 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత

టెన్త్‌లో ఉత్తీర్ణత
92.24%

- రాష్ట్రస్థాయిలో 21వ స్థానం
- సత్తుపల్లి, నేలకొండపల్లి, వైరా గురుకులాల్లో నూరుశాతం

ఖమ్మం ఖానాపురం హవేలీ, ఏప్రిల్ 30: టెన్త్ ఫలితాల్లో ఖమ్మం జిల్లా పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో గతేడాది కంటే ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం పెరిగింది. గతేడాది 88.72గా ఉన్న ఉత్తీర్ణత శాతం... ఈ ఏడాది 92.24గా ఉంది. అయితే గతేడాది ఫలితాల్లో ఖమ్మం జిల్లా రాష్ట్రస్థాయిలో 18వ స్థానంలో నిలవగా, ఈ ఏడాది 21వ స్థానానికి చేరింది. జిల్లాలో మొత్తం 16,541మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 15,258మంది ఉత్తీర్ణత సాధించారు. బీసీ, మైనారిటీ గురుకులాల్లో ఉత్తీర్ణత శాతం ఈ ఏడాది కొంత మెరుగ్గానే ఉంది. మైనారిటీ గురుకులాల్లో 758మంది పరీక్షలకు హాజరుకాగా 743 మంది ఉత్తీర్ణత సాధించారు. వీటిలో ఉత్తీర్ణత శాతం 98.03గా ఉంది. ఆరుగురు విద్యార్థులు 10 జీపీఏ సాధించారు. ఇక బీసీ గురుకులాల్లో మొత్తం 406మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 399మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వీటిలో ఉత్తీర్ణత శాతం 98.28గా ఉంది. సత్తుపల్లి, నేలకొండపల్లి, వైరా గురుకులాలు నూరుశాతం ఫలితాలు సాధించాయి.

కంచుకోటలో కాంగ్రెస్ సత్తాచాటాలి



డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఎంపీ రేణుకాచౌదరి

2



మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

అభివృద్ధి బాధ్యత నాది

» వ్యవసాయశాఖామంత్రి తుమ్మల

దమ్మపేట, ఏప్రిల్ 30: ఉమ్మడి ఖమ్మంజిల్లాతో పాటు అశ్వారావుపేట నియోజక వర్గ అభివృద్ధి బాధ్యత తనదని, సమన్వయంతో పనిచేసి ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి గెలిపించేందుకు ఆచరణలో మీరు చూపెట్టాలని వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. దమ్మపేట మండలంలో అల్లిపల్లిలో ఆలపాటి రాంచంద్ర ప్రసాద్ నివాసంలో మంగళవారం రాత్రి అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈసందర్భంగా తుమ్మల మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి జిల్లాకు నీటిని తీసుకెళ్ళేందుకు కృషి చేస్తున్నానని అన్నారు. సీతారామతో దమ్మపేట మండలంలో నీటి ఎద్దడి తీరుతుందని అన్నారు. వర్షాకాలం మొత్తం కేసీఆర్ సీఎంగా ఉన్నారని, ఇప్పుడేమో తాము ఎండకాలం మంత్రులయ్యామని అనటంతో సమేశంలో నవ్వులు విరబూసాయి. ఈసమావేశంలో అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డి కాంగ్రెస్ నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.

ఎండలు భగ భగ

ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 30: ఎండలు మండిపోతున్నాయి. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉభయ జిల్లాల్లో పలు మండలాల్లో అధికారులు రెడ్ఎలర్ట్ ప్రకటించారంటే ఎండల తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. మంగళవారం ఖమ్మంజిల్లాలోని చింతకాని మండలం నాగులవంచలో 44.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదుకాగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏడూళ్ల బయ్యారంలో 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది.

ఎండతీవ్రత దృష్ట్యా ఉభయ జిల్లాల్లోని పలు మండలాల్లో అధికారులు రెడ్ఎలర్ట్ ప్రకటించారు. ఖమ్మం జిల్లాలోని కూసుమంచి,నేలకొండపల్లి, ముదిగొండ, చింతకాని, బోనకల్, తిరుమలాయపాలెం, ఖమ్మం అర్బన్, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి మండలాలతో పాటు ఏన్కూరు,ఖమ్మం రూరల్ మండలాల్లోని కొన్ని గ్రామాల్లో రెడ్అలర్ట్ ప్రకటించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కరకగూడెం, పినపాక,మణుగూరు, చర్ల, అశ్వాపురం, దుమ్ముగూడెం, పాల్వంచ, కొత్తగూడెం, సుజాతనగర్, చుంచుపల్లి, జూలూరుపాడు, ఆళ్లపల్లి చంద్రుగొండ, ముల్కలపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో అధికారులు రెడ్ఎలర్ట్ ప్రకటించారు. కాగా, వేసవి ఎండల తీవ్రత, వడగాడ్పులతో ప్రజలు బయటకు రావాటంటేనే భయపడుతున్నారు. ఉదయం 9గంటలకే ఉష్ణోగ్రతలు 43 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి. దీంతో ప్రజలు బయటకు రావటం లేదు. కాగా వేసవి తీవ్రత లోక్‌సభ ఎన్నికల ప్రచారంపై ప్రభావం చూపుతోంది. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ఎండ తీవ్రతకు భయపడి తమ ప్రచార షెడ్యూల్‌ను మార్చుకుంటున్నారు.

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే..

కొత్తగూడెం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనని, ఆ రెండు పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణలో ఉన్న గోదావరి నీటిని ఇతర రాష్ట్రాలకు తీసుకెళ్లేందుకు ప్రధాన మంత్రి కుట్ర చేశారని, అదే జరిగితే ఇక్కడి వారి బతుకులు ఏం కావాలని కేసీఆర్ ప్రశ్నించారు. అలాంటి బీజేపీ, కాంగ్రెస్‌కు ఎందుకు ఓటు వేయాలని ప్రజలందరు ఆలోచించాలన్నారు. కాంగ్రెస్, బీజేపీకి ఓట్లు వేస్తే రైతుల వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడతారన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేసీఆర్ చేపట్టిన బస్సుయాత్ర మంగళవారం రాత్రి భద్రాద్రి జిల్లా కేంద్రమైన కొత్తగూడెం చేరుకుంది. ఈ సందర్భంగా ఖమ్మం లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్ అభ్యర్థి మాలోత్ కవితానాయక్‌ల విజయాన్ని కాంక్షిస్తూ పట్టణంలో రోడ్‌షో నిర్వహించి సూపర్‌బజార్‌సెంటర్‌లో కార్నర్ మీటింగ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పంట పొలాలు సస్యశ్యామలం చేసేందుకు తమ ప్రభుత్వ హయాంలో గోదావరిపై సీతారామ ప్రాజెక్టును నిర్మించామని తెలిపారు. రాష్ట్రంలోనే భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో 1.50లక్షల ఎకరాల పోడుభూములకు పట్టాలు ఇచ్చినట్లు గుర్తు చేశారు. వారందరికీ రైతుబంధు కూడా ఇచ్చామన్నారు. ప్రజల వద్దకు పాలన తీసుకెళ్లేందుకు జిల్లాల విభజనలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను ఏర్పాటు చేశామన్నారు. కలెక్టరేట్ సముదాయ భవనాన్ని నిర్మించామన్నారు.

కేంద్ర ప్రభుత్వం నుంచి అత్యధికంగా నిధులు రావాలంటే గోదావరి నీళ్ల రైతులకు అందాలంటే లోక్‌సభ ఎన్నికల్లో తప్పనిసరిగా బీఆర్ఎస్ అభ్యర్థులైన నామా నాగేశ్వరరావు, మాలోత్ కవితానాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గుగనులను ప్రైవేటీకరించేందుకు ప్రయత్నించగా తామే అడ్డుకున్నామని గుర్తు చేశారు. కొత్తగా ఏర్పడిన భద్రాద్రి జిల్లాను తొలగించాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందని ఆరోపించారు.

కేంద్రంలో, రాష్ట్రంలో బడేభాయ్, .. చోటేభాయ్‌ల పరిపాలనను అరికట్టేందుకు ప్రజలందరూ ఏకమై లోక్‌సభ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. తన ప్రభుత్వ హయంలో విద్యుత్, కోత లేదని ప్రస్తుతం 24గంటల విద్యుత్ సరఫరా జరగడం లేదన్నారు. అరచేతిలో వైకుంఠం చూపించి ప్రజలను మోసగించి ఓట్లు వేయించుకుని ప్రజలకు ఇచ్చిన హామీలను నట్టేట ముంచారని సీఎం రేవంత్‌రెడ్డిపై విమర్శలు గుప్పించారు.

తాను బస్సులో వస్తుండగా ఖమ్మం నుంచి కొత్తగూడెం వరకు ప్రజలు, కూలీలు తనకు స్వాగతం చెబుతూ జైజైలు కొట్టారన్నారు. తెలంగాణకు నిధులు, నీళ్ల రావాలంటే తప్పని సరిగా నామా, కవితను గెలిపించాలని కోరారు. మహిళలు, యువకులు, విద్యార్థులు, మేధావులు ఆలోచించి బీఆర్ఎస్‌కు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

కార్నర్ మీటింగ్‌లో బీఆర్ఎస్ లోక్‌సభ అభ్యర్థులు నామా నాగేశ్వరరావు, మాలోత్ కవితానాయక్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీమంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎమ్మెల్సీ తాతామధు, మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, రేగా కాంతారావు, మెచ్చా నాగేశ్వరరావు, మదన్‌లాల్, కొత్తగూడెం ఇంచార్జ్ ఉప్పుల వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు పోస్టాఫీస్ సెంటరు నుంచి సూపర్‌బజారు వరకు సాగిన కేసీఆర్ రోడ్‌షోకు బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి.

సింగరేణి అతిథిగృహంలో కేసీఆర్ బస

కొత్తగూడెంలో కార్నర్ మీటింగ్ అనంతరం కేసీఆర్ కొత్తగూడెంలోని సింగరేణి ఇల్లెందు అతిథి గృహంలో మంగళవారం రాత్రి బస చేశారు. ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, తాతామధు, మాజీమంత్రులు పువ్వాడ అజయ్‌కుమార్ తదితరులు పాల్వంచలోని సుగుణాగార్డెన్‌లో బసచేశారు. బుదవారం ఉదయం కొత్తగూడెం నుంచి కేసీఆర్ మహబూబాబాద్ నియోజకవర్గానికి బయలుదేరి వెళ్లనున్నారు.

కంచుకోటలో కాంగ్రెస్ సత్తాచాటాలి

ఖమ్మం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): 'కాంగ్రెస్ పార్టీకి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కంచుకోట.. లోకసభ ఎన్నికల్లో సమిష్టిగా పనిచేసి మరోసారి కాంగ్రెస్ సత్తా చాటాలి..' అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి పిలుపునిచ్చారు. ప్రత్యేక రాష్ట్రంలో జరిగిన ప్రతి అసెంబ్లీ ఎన్నిల్లోనూ ఉమ్మడి జిల్లాలో బీర్ఎస్ ఒక్కసీటుకే పరిమితమైందన్నారు.

ఖమ్మంలోని డీసీసీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అధ్యక్షతన మండల పార్టీ అధ్యక్షులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఖమ్మం జిల్లా కంచుకోట లాంటిదన్నారు. అధికారంలో లేకపోయినా పార్టీ జెండా భుజానవేసుకొని కాంగ్రెస్ పార్టీని గెలిపించిన చరిత్ర ఈ జిల్లాకు ఉందన్నారు. రాష్ట్ర విభజన తర్వాత జరిగిన మూడు అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఉమ్మడి జిల్లా ప్రజలు ఒక్కసీటు మాత్రమే ఇచ్చారన్నారు. ఇది పార్టీ కార్యకర్తల కృషి ఫలితమన్నారు. మతం పేరుతో ప్రజలమధ్య విద్వేషాలు కలిగిస్తున్న బీజేపీకి బుద్ధిచెప్పాలన్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసిన రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. బీఆర్ఎస్‌నాయకులు జిల్లాలో తిరుగుతూ అవాకులు, చవాకులు పేలుతున్నారని, వారికి ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలన్నారు. వారు పదేళ్ల అధికారంలో ఉండి ప్రజలకు చేసిందేంటని ప్రశ్నించారు.

కేసీఆర్ అబద్ధపు ప్రచారాలు

వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కేసీఆర్ అబద్ధపు ప్రచారాలను ఇకపై తెలంగాణ ప్రజలు నమ్మరన్నారు. బస్సుయాత్ర పేరుతో తిరుగుతూ రాష్ట్రంలో కరెంట్ కోతలు ఉన్నాయని, పంటలు ఎండిపోతున్నాయని, సాగర్ నీరు ఇవ్వలేదని కేసీఆర్ చెబుతున్న మాటలు ప్రజలు వినే పరిస్థితిలో లేరన్నారు. వర్షాకాలంలో సాగర్‌లో నీళ్లున్నా ఇవ్వని కేసీఆర్ ఎండాలకాలంలో నీరు లేకపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా ఇస్తుందని నిలదీశారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీకి అండగా నిలిచి రాహుల్‌ను ప్రధాని చేయాలంటే క్రమశిక్షణతో సమిష్టిగా కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతతో గెలిపించాలన్నారు. పెద్దల ఆహ్వానంతో కాంగ్రెస్‌లో చేరిన తనను కార్యకర్తలు అక్కున చేర్చుకుని అహర్నిశలు శ్రమించి గెలిపించారన్నారు. వారి రుణం తీర్చుకుని తీరుతామన్నారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో తనతో ఎంతోమంది నడిచారని, కొందరు తనతోపాటే కాంగ్రెస్‌లోకి వచ్చారని, ఇప్పుడు కొందరు వస్తామని చెబుతున్నారన్నారు. అయితే స్థానిక ఎమ్మెల్యేల అనుమతి, కార్యకర్తల ఆమోదం లేకుండా వారిని చేర్చుకునే ప్రసక్తిలేదని తేల్చి చెప్పానన్నారు.

సమావేశంలో రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి మాట్లాడుతూ పదేళ్ల పాలనలో కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని విధాలా దోచుకుంటే ప్రధాని మోదీ దేశాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. మహిళల మంగళసూత్రాలు విలువ తెలియని మోదీ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారన్నారు. ఖమ్మంజిల్లాలో కత్తుల్లాంటి కాంగ్రెస్ కార్యకర్తలున్నారని, అందరు సమిష్టిగా పార్టీని గెలిపించాలని కోరారు. రఘురాంరెడ్డి గెలుపు ద్వారా కేంద్రం నుంచి జిల్లాకు ఇద్దరం కలిసి నిధులు తెప్పిస్తామన్నారు. సమావేశంలో కాంగ్రెస్ ఖమ్మం అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ అందరు సమిష్టిగా తన విజయానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీలు బాలసాని లక్ష్మీనారాయణ, పోట్ల నాగేశ్వరరావు, రాయల నాగేశ్వరరావు, నగర అధ్యక్షుడు జావీద్ పాల్గొన్నారు.

బీజేపీ చీడను వదిలించాలి

రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి పట్టిన బీఆర్ఎస్ చీడను అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించామని, ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల్లో దేశానికి పట్టిన బీజేపీ చీడను వదించేందుకు కార్యకర్తలు మరింత శ్రమించాలన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటికే రెండు దఫాల్లో జరిగిన ఎన్నికల్లో ఇండియా కూటమికే అనుకూలమైన ట్రెండ్ ఉందని ఎగ్జిట్‌పోల్స్ చెబుతున్నాయని తెలిపారు. ఆ ట్రెండ్‌ను తెలంగాణలోనూ కొనసాగించాలన్నారు. ఖమ్మంలో రఘురాం రెడ్డి విజయానికి సమిష్టిగా కృషిచేయాలన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, వామపక్షాలు సమైఖ్యంగా ప్రణాళికబద్ధంగా పనిచేసి పార్టీకి ఘన విజయం అందించాలని కోరారు. తద్వారా జిల్లాకు కేంద్ర నిధులు తెచ్చుకుందామన్నారు.

మీలో ఒకడిని.. ఓటుతో ఆశీర్వదించండి: నామా



ప్రయాణికులతో మాట్లాడుతున్న నామా

ఖమ్మంకార్పొరేషన్, ఏప్రిల్30: ' మీలో ఒకడిగా ఉన్నాను. సమస్యలు ఎక్కడున్నా పిలిస్తే మీ ముందుంటాను.. వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించండి..' అంటూ బీఆర్ఎస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు కోరారు. మంగళవారం నామా నగరంలోని పాతబస్టాండ్‌లో ప్రయాణికులకు కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రెండుసార్లు ఎంపీగా గెలిచి, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండేవాడినన్నారు. పాతబస్టాండ్ ఆటోఅడ్డా వద్దకు వెళ్లిన నామా అక్కడి ఆటోడ్రైవర్లతో మాట్లాడారు. ఆటోనడిపి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా నామా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేతకానితనం వల్ల ఆటోడ్రైవర్లు పూటగడవక అవస్థలు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు దేరంగుల బ్రహ్మం, చిత్తారు సింహాద్రియాదవ్, వాకదిని కోటేశ్వరరావు, గొడ్డేటి మాధవరావు, మోరంపుడి ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజలు బీజేపీకి పట్టం కట్టనున్నారు..: తాండ్ర



మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి తాండ్ర

అశ్వారావుపేట, ఏప్రిల్ 30: పార్లమెంట్ ఎన్నికలలో ఖమ్మం ప్రజలు బీజేపీకి పట్టం కట్టనున్నారని బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోదరావు అన్నారు. మంగళవారం అశ్వారావుపేటలో ఆయన ఓట్లును అభ్యర్థిస్తూ రోడ్‌షోను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రోడ్‌షోకు హాజరైన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ చెప్పేది ఒక్కటి చేసేది కటని అన్నారు. పదేళ్ళ బీఆర్ఎస్ పాలనలో జిల్లా అభివృద్ధి చేసింది శూన్యమన్నారు. తనను గెలిపిస్తే భద్రాచలాన్ని మరో అయోధ్యగా అభివృద్ధి చేస్తానని, పామాయిల్ బోర్డు మంజూరుకి కృషి చేస్తానని ప్రకటించారు. మండల బీజేపీ అధ్యక్షుడు బండారి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి విజయరామారావు, నియోజకవర్గ కన్వీనర్ జి శ్రీనివాస్, మద్దాల దేవి, జిల్లా నాయకులు ఎస్‌వీటి కొండ, పార్వతి, రాము, అరవింద్, చవ్వా రమేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ సమావేశంలో గలాట

» ఎంపీ రేణుక వ్యాఖ్యలపై నాయకుల నిరసన » ఇరు వర్గాల మధ్య వాగ్వాదం

ఖమ్మం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి విజయం కోసం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన ముఖ్యనాయకులు, కార్యకర్తల సమావేశంలో విభేదాలు భగ్గుమన్నాయి. రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి మాట్లాడుతున్న సమయంలో చేసిన కొన్ని వ్యాఖ్యలపై కొందరు నాయకులు అభ్యంతరం చెబుతూ గొడవ చేశారు. రేణుకాచౌదరి ప్రసంగిస్తూ.. చదువురాని వారు, తప్పుడు సర్టిఫికెట్లతో పార్లమెంట్‌కు రావడం వల్ల, రాజ్యాంగ హక్కులపై మాట్లాడకపోవడం వల్లనే దేశానికి ఈ దుస్థితి పట్టిందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థిగా అన్ని అర్హతలున్న రామసహాయం రఘురాంరెడ్డిని పార్టీ అధిష్టానం ఎంపిక చేసిందన్నారు. అయితే మండల పార్టీ అధ్యక్షులు ఈ సమావేశంలో ఎక్కడున్నారో కనిపించడంలేదని, కొందరు రాలేదని, ఇలా నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. మోసాలు, నాటకాలు మానేసి పదవులు తీసుకున్న వారు బాధ్యతగా పనిచేయాలన్నారు.

సోషల్‌మీడియాలో అడ్డగోలుగా ఫోటోలు పెట్టుకోవడం కాదని, పోలింగ్ బూత్‌ల వారీగా ఏ బూత్‌లో ఎన్ని ఓట్లు వచ్చాయో చూస్తామని వ్యాఖ్యానించారు. పదవులు కావాలనుకున్న వారు పట్టుదలతో పనిచేయాలని చెబుతుండగా కొందరు పార్టీ నాయకులు రేణుకాచౌదరి ప్రసంగానికి అడ్డం తగిలారు. సమావేశానికి పార్టీ మండల అధ్యక్షులందరూ వచ్చారని, తాము రాలేదని చెప్పడం తగదని కొందరు నిలబడి అరవడంతో సమావేశంలో రసాభాసగా మారింది. ఈ సమయంలో రేణుకాచౌదరి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ "ఈ పౌరుషం ఎన్నికల్లో బీజేపీపై చూపించండి" అంటూ నాయకులందరినీ కూర్చోవాలని సూచించారు. అయినా వారు ఆగకపోవడంతో రేణుకాచౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలో రేణుకాచౌదరి వర్గీయులు కూడా ఆమెకు మద్దతుగా నిలబడి గొడవ చేయడంతో సభ రసాభాసగా మారింది. దీంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల, పొంగులేటి కార్యకర్తలు, నాయకులకు సర్దిచెప్పారు. అనంతరం భట్టి మైక్ అందుకుని ప్రసంగించడంతో గొడవ సద్దుమణిగింది.

పచ్చి అబద్ధాల కోరు.. కేసీఆర్

» పదేళ్లు పరిపాలించి ఒక్క హామీని అమలు చేయలే

» ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

కూసుమంచి/ మధిర/ ఖమ్మం సంక్షేమ విభాగం/ కొణిజర్ల / వైరా, ఏప్రిల్ 30: అధికారంలోకి వచ్చి కొన్ని రోజులైనా గడవని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నోటికొచ్చినట్లు అబద్ధాలు మాట్లాడుతున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శలు గుప్పించారు. ఖమ్మం లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రేణుకాచౌదరితో కలిసి కూసుమంచి, వైరా, కొణిజర్లలో రోడ్ షో, మధిర మండలం దెందుకూరులో జరిగిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు. ఈసందర్భంగా కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. దళితులకు మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, డబుల్ ఇళ్లు.. ఇలా ఏఒక్క హామీని అమలు చేయని పెద్ద మనిషి, ఈరోజు కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారని ధ్వజమెత్తారు. తాము అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.10లక్షల వరకు ఆరోగ్యశ్రీ, రూ.500కే గ్యాస్‌బండ పథకాలు అమలుచేసిన ఘనత ఉందన్నారు. విద్యార్థులకు వెంటనే మెస్ చార్జీలు ఇచ్చామని, ఉద్యోగులకు ఫస్టు తారీఖే జీతాలు చెలిస్తున్నామని తెలిపారు. పదేళ్ల పరిపాలించి రాష్ట్ర ఆర్థిక స్థితిని దోపిడీ చేసి, అధోగతిపాల్జేసిన కేసీఆర్.. తనస్థాయిని మరిచి కరెంటు పోతుందంటూ అబద్ధాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తామని, రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని, అర్హులందరికీ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అబద్ధాలు, పిట్టకథలు చెబుతున్న బీజేపీ, బీఆర్ఎస్‌లకు తగిన బుద్ధి చెప్పాలని

ప్రజాసంక్షేమం కోసం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకుందామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మత, ప్రాంత విద్వేషాలను రెచ్చగొట్టే బీజేపీని, ఆపార్టీతో అంటకాగుతున్న బీఆర్ఎస్‌కు ఈఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రతిపేద రైతుకి రైతుబంధును వారి ఎక్కౌంట్లలో పడేలా చేసింది కనిపించడం లేదా అన్ని ప్రశ్నించారు. ప్రతి హామీని పక్కాగా అమలుచేస్తున్నామని, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆచరణలో చూపిస్తామని అన్నారు. పదేళ్ల పాలించిన కేసీఆర్ అంతా నిర్వీర్యం చేసి ఇప్పుడు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నరని ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి మాట్లాడుగా తాను ముమ్మాటికీ లోకలేనని, అందరికి అందుబాటులో ఉంటూ పాలనసాగిస్తానని హామీ ఇచ్చారు. కార్యకర్తలు, నాయకులు పార్టీ గెలుపుకోసం శక్తి వంచన లేకుండా కృషిచేయాలని కోరారు. ఖమ్మంలో నిర్వహించిన పలు ఆత్మీయ సమ్మేళనాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రేణుకా చౌదరి, వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, తుమ్మల యుగంధర్, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, హఫీజుద్దీన్, వడ్డెబోయిన నర్సింహారావు, దీపక్ చౌదరి, బాలగంగాధర్ తిలక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు



మాట్లాడుతున్న కూనంనేని

ఖమ్మం సంక్షేమ విభాగం, ఏప్రిల్ 30: లోక్‌సభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్‌తో పొత్తుల విషయంలో జరిపిన చర్చల్లో సీపీఐ ఖమ్మం స్థానాన్ని ఆశించిందని, కానీ 'ఇండియా' కూటమిలో కాంగ్రెస్‌కు కేటాయింపు జరగటంతో రాష్ట్రంలోని 17లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఖమ్మం సీపీఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడారు. గురువారం ఖమ్మంలో పార్లమెంటరీ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. 4న కొత్తగూడెంలో నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభకు హాజరవుతామన్నారు. ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డికి మద్దతు ఇప్పటికే ప్రకటించామని వివరించారు.

పార్టీ సోషల్ మీడియా విభాగం పెట్టిన పోస్టింగ్‌లకు పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి ఎలా బాధ్యత వహిస్తారని కూనంనేని ప్రశ్నించారు. ప్రతిపక్షంలోని సీఎంలను జైలుకు పంపటం మోదీకి అలవాటుగా మారిందని ఆరోపించారు. రేవంత్‌రెడ్డిని జైలుకు పంపుతారని తాను ముందే కాంగ్రెస్ పార్టీని హెచ్చరించానని గుర్తు చేశారు. గతంలో అనేక పర్యాయాలు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా కులాలు, మతాల మధ్య రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారని ఆ సమయంలో ఢిల్లీ పోలీసులు నోటీసులు ఇచ్చి ఎందుకు కోర్టుకు పంపలేదని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్న ముఖ్యమంత్రులను సరైన ఆధారం లేకుండా జైలుకు పంపి రాజకీయంగా బీజేపీ బలపడటానికి ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ముందుగా ఓటమిని గ్రహించిన మోదీ హిందువులను రెచ్చగొట్టే లా ముస్లిం రిజర్వేషన్ తొలగిస్తామని, మహిళల పుస్తెల తాళ్లు ముస్లింలకు ఇస్తారని విద్వేష ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు, రాష్ట్ర నాయకుడు మహ్మద్ మౌలాన, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జమ్ముల జితేందర్‌రెడ్డి, ఎస్‌కే జానిమియా పాల్గొన్నారు.

పది ఫలితాల్లో న్యూ విజన్ హవా


ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

ఖమ్మం ఖానాపురంహవేలి, ఏప్రిల్ 30: రాష్ట్రంలో మంగళవారం ప్రకటించిన పదోతరగతి ఫలితాల్లో ఖమ్మం నగరంలోని న్యూవిజన్ పాఠశాల విద్యార్థులు విజయవిహారం చేశారని విద్యాసంస్థల చైర్మన్ సీహెచ్‌జీకె ప్రసాద్ తెలిపారు. పాఠశాలకు చెందిన 48 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించారని పేర్కొన్నారు. 61 మంది 9.8 జీపీఏ, 57 మంది 9.7, 62 మంది 9.5, 40 మంది 9.3జీపీఏ సాధించారని తెలిపారు. 9.2 జీపీఏ 32 మంది, 9 జీపీఏ 37 మంది పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించటం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రసాద్ మాట్లాడుతూ పదోతరగతి ఫలితాల్లో న్యూ విజన్ పాఠశాల విద్యార్థులు అత్యధిక ఫలితాలు సాధించి జిల్లాలోనే ముందున్నారన్నారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. అత్యధిక గ్రేడ్ పాయింట్లు సాధించిన ఏకైక పాఠశాల న్యూవిజన్‌నే అన్నారు. అనంతరం విద్యార్థులను చైర్మన్ తోపాటు డైరెక్టర్ గోపిచంద్, అకడమిక్ డైరెక్టర్ కార్తీక్, ప్రిన్సిపాల్ అబాద్‌అలీ షైఖేల్, ఉపాధ్యాయులు అభినందించారు.

పది ఫలితాల్లో త్రివేణి ప్రభంజనం



విద్యార్థులను అభినందిస్తున్న త్రివేణి పాఠశాల డైరెక్టర్లు, సిబ్బంది

ఖమ్మం ఖానాపురంహవేలి ఏప్రిల్ 30: రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం ప్రకటించిన పదోతరగతి పరీక్షా ఫలితాల్లో నగరంలోని త్రివేణి పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పాఠశాల యాజమాన్యం తెలిపింది. మొత్తం త్రివేణి పాఠశాలలకు చెందిన 71 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించి జిల్లాలోనే అగ్రగామిగా ఉన్నారని తెలిపారు. 149 మంది 9.8, 227 మంది 9.7, 538 మంది 9 జీపీఏపైన సాధించారని పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు. ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాల విద్యార్థులు 13 మంది 10 జీపీఏ సాధించారని పేర్కొన్నారు. వీరితో పాటు పలువురు విద్యార్థులు 9.8, 9.7, 9.5, 9.3, 9.2 జీపీఏ సాధించారని తెలిపారు.ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ పదోతరగతి ఫలితాల్లో త్రివేణి పాఠశాల విద్యార్థులు అత్యధిక ఫలితాలు సాధించి జిల్లాలోనే ముందున్నారన్నారు. ఇంతటి ఘన విజయాన్ని అందించిన ఉపాధ్యాయులను విద్యార్థులను, వారి తల్లితండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి, కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వర రావు, పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, మురళీకృష్ణ, తదితరులు విద్యార్థులను అభినందించారు.

శ్రీచైతన్య విజయ దుందుభి


ప్రతిభ చూపిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఖమ్మం ఖానాపురం హవేలి ఏప్రిల్ 30: పదోతరగతి ఫలితాల్లో ఖమ్మం నగరంలోని శ్రీచైతన్య విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పాఠశాల యాజమాన్యం తెలిపింది. పాఠశాలకు చెందిన 557 మంది 10 జీపీఏ, 1147 మంది 9.8, 1702 మంది 9.7 జీపీఏ సాధించారని విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్యలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గణితంలో 3845, సైన్స్‌లో 4099, సోషల్‌లో 4351తోపాటు ఇతర సబ్జెక్టులలో 11669 మంది విద్యార్థులు ఏ గ్రేడ్‌లు సాధించారని తెలిపారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు శ్రీచైతన్య ఎప్పుడూ ముందుంటుందని అన్నారు.

హార్వెస్ట్‌కు ఉన్నత శ్రేణి ఫలితాలు


విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

ఖమ్మం ఖానాపురం హవేలి ఏప్రిల్ 30: పదోతరగతి ఫలితాల్లో ఖమ్మం నగరంలోని హార్వెస్ట్ పాఠశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని పాఠశాల యాజమాన్యం మంగళవారం తెలిపారు. పాఠశాలకు చెందిన సీహెచ్. తేజ, ఆర్. సాయి మోక్షజ్ఞ, ఎం. మోక్షజ్ఞ, బి. తేజస్, కె. అక్సాన్, కె. జోషిత, ఎం. సార్థిక, ఎం. నాగప్రతిభలు 10 జీపీఏలు సాధించారని తెలిపారు. 9 మంది 9.8, 11 మంది 9.7, 10 మంది 9.5, ఐదుగురు 9.3, 10మంది 9.2, 12 మంది 9 జీపీఏ సాధించారని విద్యాసంస్థల కరస్పాండెంట్ రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతీరెడ్డిలు తెలిపారు. తెలుగులో 51 మంది, హిందీలో 25, ఆంగ్లంలో 54, గణితంలో 39, సైన్స్‌లో 27, సోషల్‌లో 74 మంది విద్యార్థులకు 10 జీపీఏ సాధించినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.

ఫలితాల్లో శ్రీవిద్య హవా


విద్యార్థులను అభినందిస్తున్న విద్యాసంస్థల సీఈవో మేదరమెట్ల చైతన్య కృష్ణ, విద్యాసంస్థల జీఎం నరేష్

కొత్తగూడెం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షల్లో శ్రీ విద్య స్కూల్ విద్యార్థులు సత్తాచాటారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా అత్యధికంగా 10 జీపీఏ ముగ్గురు విద్యార్థులు బి. పావని, టి. ఉదయ్ ఆదిత్య, వి. నైష ఉన్నారు. 9. 8 జీపీఏ 13 మంది విద్యార్థులు అంతేకాక 9.0 పైగా జీపీఏ 52 మంది విద్యార్థులు సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం విద్యాసంస్థల సీఈవో మేదరమెట్ల చైతన్య కృష్ణ శ్రీ విద్యా విద్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఇంతటి ఘన విజయానికి కారకులైన ఉపాధ్యాయని, ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం విద్యాసంస్థల జీఎం నరేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడం, అందుకు తగిన మౌలిక వసతులు కల్పించడంలో శ్రీ విద్యా ఎప్పుడు ముందంజలో ఉంటుందని, విద్యార్థుల యొక్క ఆల్‌రౌండ్ డెవలప్‌మెంట్ దృష్టిలో ఉంచుకుని ఇంకా ఎన్నో సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు యాజమాన్యం అడుగులు వేస్తుందని అన్నారు. సీఈవో శ్రీ చైతన్య కృష్ణ, ఈఎం నరేష్, ప్రిన్సిపాల్ నిరుపమ, అకాడమిక్ కో ఆర్డినేటరు సీహెచ్. రమేష్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పది ఫలితాల్లో మధు ప్రభంజనం

వైరా, ఏప్రిల్ 30: పదోతరగతి పరీక్షా ఫలితాల్లో వైరాలోని మధు విద్యాలయ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈ పాఠశాలలో 97.7శాతం ఉత్తీర్ణత లభించింది. 43మందికిగానూ 42మంది ఉత్తీర్ణులయ్యారు. బి.కార్తీక, సీహెచ్.అఖిలేందర్‌రెడ్డి 9.8జీపీఏ సాధించారు. ఈ విద్యార్థులను మధు విద్యాసంస్థల కరస్పాండెంట్ మల్లెంపాటి రంజిత్, ఉపాధ్యక్ష, కోశాధికారులు మల్లెంపాటి ప్రసాదరావు, నర్మద, ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, సౌజన్య అభినందించారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.


విద్యార్థులకు స్వీట్లు తినిపిస్తున్న ఉపాధ్యాయులు



విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్లు శ్రీధర్‌రావు, కృష్ణవేణి

రెజోనెన్స్ జయకేతనం

ఖమ్మం ఖానాపురంహవేలి ఏప్రిల్ 30: రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం ప్రకటించిన పదోతరగతి ఫలితాల్లో ఖమ్మం నగరంలోని రెజోనెన్స్ శ్రీనగర్ కాలని పాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని పాఠశాల యాజమాన్యం తెలిపారు. పాఠశాలకు చెందిన బి.అక్షిత, ఎ.హర్షిత, సీహెచ్. హిమజ, పి. అనిరుద్ వర్మ, యస్. శ్రీనందిని, వై. శ్రీరాంలు 10జీపీఏ సాధించారని తెలిపారు. వీరితోపాటు 8 మంది 9.8, 16 మంది 9.7, 50 మందికి 9 జీపీఏలు సాధించారని పాఠశాల డైరెక్టర్లు కొండా శ్రీధర్‌రావు, కృష్ణవేణిలు తెలిపారు. అనంతరం విద్యార్థులను డైరెక్టర్ల తోపాటు ప్రిన్సిపాల్ యం. ప్రసన్నరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

విన్‌ఫీల్డ్ విజయభేరి

ఖమ్మం ఖానాపురంహవేలి ఏప్రిల్ 30: పది ఫలితాల్లో ఖమ్మం నగరంలోని విన్‌ఫీల్డ్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ జీపీఏలు సాధించిందని పాఠశాల యాజమాన్యం తెలిపింది. పాఠశాలకు చెందిన 8 మంది విద్యార్థులకు 10 జీపీఏ, 8 మందికి 9.8, 7గురికి 9.7తో పాటు మొత్తంగా 9 అంత కంటే ఎక్కువ జీపీఏలు 58 మంది విద్యార్థులు సాధించారని పాఠశాల డైరెక్టర్లు గద్దె పుల్లారావు, మన్నె కిషోర్‌కుమార్, పోలవరపు శ్రీకాంత్‌లు తెలిపారు. 10 జీపీఏ సాధించిన విద్యార్థులు బి.మోహన్, జ్ఞానవర్షిని, యన్ చంద్రలేఖ, బి. శ్రావ్యఅభినయ, ఇ. హర్షిత్, సాయి, ఎండీ. నసీర్‌అలి, వై. శ్రీరామ్‌లు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ గత సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది అద్భుత ఫలితాలు సాధించామన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం


విజయకేతనం చూపిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

పది ఫలితాల్లో సర్వజ్ఞ ప్రభంజనం

ఖమ్మం ఖానాపురంహవేలి ఏప్రిల్ 30: పదోతరగతి ఫలితాల్లో ఖమ్మం నగరంలోని సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పాఠశాల యాజమాన్యం తెలిపింది. పాఠశాలకు చెందిన శ్రీరామ్ ప్రీతిక 10జీపీఏ, మోతుకూరి మన్విత్‌శ్రీ 9.8, ఇందుమతి, లక్ష్మీ సాహితి 9.7, వెంకట అక్షయ్ 9.3, తహూరానూర్ 9.2, రుద్ర తేజ 9 జీపీఏ సాధించారని పాఠశాల డైరెక్టర్లు ఆర్‌వి నాగేంద్రకుమార్, నీలిమలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతి కోసం ప్రాధాన్యతనిస్తూ పాఠ్య, పాఠ్యేతర అంశాలను అందించటం వల్లనే ఈ ఘన విజయం దక్కిందన్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.

న్యూఇరా విజయదుందుభి

ఖమ్మం ఖానాపురంహవేలి ఏప్రిల్ 30: పదోతరగతి ఫలితాల్లో ఖమ్మం నగరంలోని న్యూఇరా పాఠశాల విద్యార్థులు విజయదుందుభీ మోగించారని పాఠశాల చైర్మన్ ఐవి రమణారావు, డైరెక్టర్ పి భుమేశ్వరరావులు తెలిపారు. పాఠశాలకు చెందిన ఇద్దరు 10 జీపీఏ, ఏడుగురు 9.8, ముగ్గురు 9.7, 44 మంది 9జీపీఏకు పైగా సాధించారని తెలిపారు. తెలుగులో 52 మందికి, హిందీలో 32, ఆంగ్లంలో 38, గణితంలో 36, సైన్స్‌లో 30, సోషల్‌లో 44 మంది విద్యార్థులకు 10 జీపీఏ సాధించినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.


విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ రమణారావు


విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ సాంబశివారెడ్డి

నిర్మల్‌హృదయ్ హవా

ఖమ్మం ఖానాపురంహవేలి ఏప్రిల్ 30: పదోతరగతి ఫలితాల్లో ఖమ్మం నగరంలోని నిర్మల్‌హృదయ్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల యాజమాన్యం మంగళవారం తెలిపారు. పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు 10 జీపీఏ, ఆరుగురు 9.8, 17 మంది 9.7 జీపీఏ సాధించారని పాఠశాల కరస్పాండెంట్ వంగా సాంబశివారెడ్డి, డైరెక్టర్ వంగా సుధాకర్‌రెడ్డిలు తెలిపారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

పదిలో బీబీఎం విజయకేతనం

ఖమ్మంఖానాపురంహవేలి ఏప్రిల్30: మంగళవారం ప్రకటించిన పదోతరగతి ఫలితాల్లో ఖమ్మం నగరంలోని నాయుడుపేటలోని బీబీఎం పాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని పాఠశాల డైరెక్టర్ జి. కాంతరావు కరస్పాండెంట్ జి నాగమణిలు తెలిపారు. 10 జీపీఏ సాధించిన విద్యార్థులు టి బాలసాయి, యూ సాత్విక్, ఎం లోహిత్ 9.8 జీపీఏ, టి భువనశ్రీ, బి శివ గోపాల్ 9.7, 9.5 జీపీఏ సాధించిన విద్యార్థులు బి. సాయిగగన యోచన, ఎ .వర్షిత్, సాయి భవాని, ఎం. హర్షిత్‌లు.ఈ సందర్భంగా డైరెక్టర్ కాంతరావు మాట్లాడుతూ ప్రది ముగ్గురిలో ఒకరికి 9 జీపీఏ సాధించామన్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.


విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం


విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ అప్పారావు

గీతాంజలి జైత్రయాత్ర

ఖమ్మం ఖానాపురంహవేలి ఏప్రిల్ 30: మంగళవారం ప్రకటించిన పదోతరగతి ఫలితాల్లో ఖమ్మం నగరంలోని గీతాంజలి పాఠశాల జైయత్రయాత్ర కొనసాగిందని పాఠశాల యాజమాన్యం తెలిపింది. పాఠశాలకు చెందిన కీర్తన, జి. స్నేహిత్, పి. విగ్దేవి, పి. నిఖిల్, కె. శ్రీవర్షిణిలు 10 జీపీఏ, ఎన్. భవ్య, సీహెచ్. ఇందిర, బి. మహేష్, కె. కార్తికేయలు 9.8, ఎస్‌కే. అఫీఫా, ఎన్. ప్రసన్నదేవి, జె. ప్రేమ్‌చంద్, ఎ. అశ్మిత 9.7 జీపీఏలు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ టివి. అప్పారావు, డైరెక్టర్లు టి. పద్మా, అరుణ్‌లు తెలిపారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.

పదిలో ఐటీడీఏ పరిధిలో ఉత్తమ ఫలితాలు

- ఆశ్రమాలల్లో 91.11, వసతి గృహాల్లో 84.34 , బీఏఎస్‌లో 100 , గురుకులాల్లో 98.90 శాతం ఉత్తీర్ణత
- ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో 31 విద్యాసంస్థల్లో వందశాతం ఫలితాలు
- విద్యార్థులను అభినందించిన ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్


భద్రాచలం ఐటీడీఏ కార్యాలయం

భద్రాచలం. ఏప్రిల్ 30: భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రికార్డు స్థాయిలో పదో తరగతి ఫలితాలు వచ్చాయి. ఐటీడీఏ పరిధిలో భద్రాద్రి జిల్లాలో మొత్తం 45 ఆశ్రమ పాఠశాలలు ఉండగా 1,878 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 1,711 మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తంగా 91.11 శాతం వచ్చింది. ఖమ్మం జిల్లా పరిధిలో 9 ఆశ్రమ పాఠశాలల్లో 315 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 263 మంది ఉత్తీర్ణులయ్యారు. 83.49 శాతం ఫలితాలు వచ్చింది. 8 వసతి గృహాల్లో 120 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 104 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 84.60 శాతం వచ్చింది. ఖమ్మం జిల్లా పరిధిలో 2 ఆశ్రమ పాఠశాలలు, 4 వసతి గృహాలలో నూరు శాతం ఫలితాలు వచ్చాయి. గిరిజన సంక్షేమ వసతి గృహాలు 13 ఉండగా ఇందులో 198 మంది పరీక్షలకు హాజరు కాగా 167 మంది ఉత్తీర్ణత సాధించారు. 84.34 శాతం నమోదైంది. బెస్ట్ అవైలబుల్ స్కీం (బీఎఎస్)లో ఒక పాఠశాలకు సంబంధించి 20 మందికి గాను 20 ఉత్తీర్ణత సాధిం చి 100 శాతం నమోదైంది. మొత్తం గురుకుల పాఠశాలలు 12 ఉండగా 910 మందికి గాను 900 మంది ఉత్తీర్ణులు కాగా 98.90 శాతం ఫలితాలు సాధించారు. గురుకులాలలో 6 చోట్ల వంద శాతం ఫలితాలు రావటం విశేషం. ఇదిలా ఉండగా ఆశ్రమ పాఠశాలల్లో 18 పాఠశాలలు వంద శాతం ఫలితాలను సాధించగా గత ఏడాది 11 పాఠశాలల్లో వంద శాతం ఫలితాలు వచ్చాయి. ఈ ఏడాది మొత్తం మీద 90.55 శాతం ఉత్తీర్ణత రాగా, గత ఏడాది 76 శాతం ఫలితాలు వచ్చాయి. ప్రతిభ చూపిన విద్యార్థులను ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ అభినందించారు.

నియోజకవర్గ అభివృద్ధే నా ప్రధాన జెండా: తెల్లం

భద్రాచలం, ఏప్రిల్ 30: నన్ను నమ్మి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రతి ఒక్కర్ని మర్చిపోనని, భద్రాచలం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావ్ పేర్కొన్నారు. భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి కోసమే పార్టీ మారాను తప్ప ప్రలోభాలకు కాదని స్పష్టం చేశారు. దుమ్ముగూడెం మండలంలో గుర్రాలబైలు, లచ్చిగూడెంలో రూ.3కోట్ల నిధులతో చెక్ డ్యాం పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. భద్రాచలం దేవస్థాన అభివృద్ధి, ఐదు పంచాయతీల విలీనం పనులు సైతం త్వరలో పూర్తయ్యేలా చర్యలు చేపడతామని అన్నారు. నా ప్రాణం ఉన్నంత వరకు ప్రతీ ఒక్కర్ని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటు పార్టీలకతీతంగా మీకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని ప్రజలకు భరోసా ఇచ్చారు. కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని ఆయన అన్నారు.

‘పది’ విద్యార్థుల విజయ దుందుభి

పలు చోట్ల నూరుశాతం ఉత్తీర్ణత.. సత్తా చాటిన విద్యార్థులు

ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన పదో తరగతి ఫలితాల్లో జిల్లా విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. అనేక ప్రాంతాల్లో నూరు శాతం ఫలితాలు వచ్చాయి. ఈ ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. అనేక మంది విద్యార్థులు 10జీపీఏ సాధించి, తమ ప్రతిభను చాటారు.

‘పేట’లో 87 శాతం ఉత్తీర్ణత..



పల్లవి ప్రతీక

అశ్వారావుపేట: పదో తరగతి ఫలితాల్లో అశ్వారావుపేట మండల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. మండలంలో అన్ని యాజమాన్యాలకు చెందిన 20 పాఠశాలలకు చెందిన 641 మంది విద్యార్థులు తెలుగు, ఆంగ్ల మాధ్యమంలో పరీక్షలు రాయగా 581 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణతా శాతం 87గా నమోదు అయింది.. మండలంలో నలుగురు విద్యార్థులు కె.పల్లవి, షీమా కౌశిక్, ప్రతీక ప్రిన్సెస్, జ్యోతి చందన 10జీపీఏ సాధించి తమ సత్తాను చాటారు. 8 ప్రభుత్వ పాఠశాలలు, 3 ప్రైవేటు పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి.

దమ్మపేటలో 99.72 శాతం..

దమ్మపేట: దమ్మపేట మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో 99.72 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలో రెండు గురుకుల పాఠశాలలు, నాలుగు ఆశ్రమ, ఎనిమిది జడ్పీపాఠశాలు ఉన్నాయి. వీటిలో దమ్మపేట జడ్పీపాఠశాల, చీపురుగూడెం ఆశ్రమ పాఠశాల మినహా వందశాతం ఉత్తీర్ణత సాధించారు. దమ్మపేట పాఠశాల విద్యార్థిని షారోన్ సోపియా, నాచారం పాఠశాలకు చెందిన దేరంగుల సుభాష్‌కుమార్ 9.8 జీపీఏ సాధించి మండల ప్రథమస్థానంలో నిలిచారు.

చంద్రుగొండలో 84 శాతం..

చంద్రుగొండ: చంద్రుగొండ మండలంలో 84 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ తెలిపారు. మండలంలోని చంద్రుగొండ, మద్దుకూరు, రేపల్లెవాడ, పోకలగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలతో పాటు అయ్యన్నపాలెంలోని కేజీబీవీ, సెయింట్ జోసఫ్ పాఠశాలకు చెందిన 233 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని వారిలో 195 మంది విద్యార్థులు ఉతీర్ణత పొందారని తెలిపారు. కాగా చంద్రుగొండ జిల్లాపరిషత్ పాఠశాలకు చెందిన మహ్మద్ ఆఫీ 9.5 జీపీతో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు.

ములకలపల్లి మండలంలో బాలికల హవా

ములకలపల్లి: ములకలపల్లి మండలంలో బాలికలు సత్తా చాటారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల నూరుశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ సునీత తెలిపారు.

పాల్వంచ మండలంలో 85.68 శాతం..

పాల్వంచ రూరల్: పాల్వంచ మండలం 85.68 శాతం ఉత్తీర్ణత సాధించిం ది. కిన్నెరసాని టీఎస్‌డబ్ల్యూఆర్ గురుకుల పాఠశాల మాత్రం నూరు శాతం ఉత్తీర్ణత సాధించింది. టీఎస్ఎస్‌డబ్ల్యూఆర్ (గర్ల్స్) పాఠశాల తెలుగు మీడి యం వరకు మాత్రమే నూరు శాతం ఉత్తీర్ణత సాధించింది. మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో 9 జీపీఏ మార్కులు 40 మంది విద్యార్థులు సాధించారని ఎంఈవో శ్రీరామ్మూర్తి తెలిపారు.

జూలూరుపాడులో 83.4 శాతం ఫలితాలు

జూలూరుపాడు: పదవ తరగతిలో మండలంలో 83.4 శాతం ఫలితాలను సాధించారు. ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. వెంగన్నపాలెంలోని సెయింట్ ఆంథోని ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ పాఠశాలకు చెందిన విద్యార్థినిలు సయ్యద్ జాస్మిన్(9 పాయింట్లు), గుగులోత్ స్పందన(9పాయింట్లు) సాధించి మండల టాపర్లుగా నిలిచారు. విద్యార్థులను ఎంఈవో వెంకట్ అభినంధించారు.



కరకగూడెం మండలంలో నూరు శాతం ఉత్తీర్ణత

కరకగూడెం: కరకగూడెంలో మండలంలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలో 88 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 88 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో జి.దీక్షిత 9.5శాతం మార్కులు సాధించి మండల ఫస్ట్‌గా నిలిచింది. విద్యార్థులకు పలువురు అభినందనలు తెలిపారు.

పినపాక 97.56 శాతం ఉత్తీర్ణత

పినపాక: పదోతరగతి వార్షిక ఫలితాల్లో పినపాక మండలం 97.56 శాతం ఉత్తీర్ణత నమోదు అయింది. 4 జిల్లా పరిషత్ పాఠశా లలు, రెండు రెసిడెన్షియల్ పాఠశాలు, ఓ కస్తూర్బా పాఠశాలలో(ఎల్చిరెడ్డిపల్లి బాలికల ఆశ్రమ పాఠశాల, ఎల్చిరెడ్డిపల్లి మహాత్మా జ్యోతిబా పూలే బాలికల పాఠశాల, ఎల్చిరెడ్డిపల్లి కేజీబీవీ పాఠశాలల్లో) మొత్తంగా 369 మంది విద్యార్థులు పరీక్ష లకు హాజరుకాగా 360 మంది ఉత్తీర్ణతతో 97.56 శాతంతో మండలం లోని పాఠశాలలు ప్రతిభ చాటాయి.

గుండాల మండలంలో 98.6శాతం ఉత్తీర్ణత

గుండాల: మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో గతంలో కంటే ఈ విద్యాసంవత్సరం పదవ తరగతి ఉత్తీర్ణత శాతం పెరిగింది. ఆశ్రమ పాఠశాలలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఏజన్సీ పాఠశాలల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణతతో పాటు అత్యధిక మార్కులు సాధించారు.

అశ్వాపురం మండలంలో 84 శాతం ఉత్తీర్ణత

అశ్వాపురం: అశ్వాపురం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 84 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 214 మంది విద్యా ర్థులు పరీక్షలకు హాజరు కాగా 179 మంది ఉత్తీర్ణుల య్యా రు. మండలంలో పరిధిలోని మల్లెల మడుగు జిల్లా పరిషత్ పాఠశాల నూరు శాతం ఉత్తీర్ణత సాధించింది. మొత్తం 44 మంది విద్యార్థులకు 44 మంది ఉత్తీర్ణులయ్యారు. అశ్వాపురం జడ్పీ హైస్కూల్ విద్యార్థి అన్నారపు హేమంత్ 9.7 గ్రేడ్ సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచారు.

బూర్గంపాడు 75.9శాతం ఉత్తీర్ణత

బూర్గంపాడు: బూర్గంపాడు మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 75.9శాతం ఉత్తీర్ణత సాధించారు. మండల పరిధిలో 11 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వాటి పరిధిలో 444 మంది విద్యార్థులు పరీక్షకు హజరు కాగా 337మంది విద్యార్థులు పాసై 75.9 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో సమ్మయ్య తెలిపారు. బూర్గంపాడు జడ్పీ బాలికల పాఠశాల విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే మైనారిటీ పాఠశాలలో 97.3శాతం ఉత్తీర్ణత నమోదైంది. ప్రతిభ చాటిన విద్యార్థులను పలువురు అభినందించారు.

దుమ్ముగూడెంలో 88.75 శాతం ఉత్తీర్ణత

దుమ్ముగూడెం: మండల వ్యాప్తంగా పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 88.76 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొత్తం పన్నెండు గిరిజన ఆశ్రమ, జిల్లా పరిషత్, కస్తూరిబా ఆశ్రమపాఠశాలల విద్యార్థులు 416 మంది పరీక్షలు రాయగా 377 మంది ఉత్తీర్ణులయ్యారు. ఆశ్రమపాఠశాలల టాపర్లుగా కొత్తపల్లి విద్యార్థులు కుంజా వివేక్ 9.3 పాయింట్లు, కుంజా నాగేశ్వరావు 9.0 పాయింట్లు సాధించారు.

హామీలిచ్చి మోసం చేసిన కాంగ్రెస్

▸▸ బీఆర్ఎస్ మానుకోట ఎంపీ అభ్యర్థి కవిత

ఇల్లెందు, ఏప్రిల్30: అధికారం కోసం అనేక హామీలు ఇచ్చి మోసగించిన కాంగ్రెస్ పట్ల ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని, బీఆర్ఎస్ వైపు ప్రజలు చూస్తున్నరని మహబుబాబాద్ లోక్‌సభ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత తెలిపారు. మంగళవారం ఇల్లెందులో మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ సమావేశంలో మానుకోట లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థి మాలోత్ కవిత మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మోసపూరిత హామీలతో ప్రజలను దగా చేసిందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల ఆగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం గురికాకతప్పదన్నారు. మానుకోటలో బుధవారం జరగనున్న కేసీఆర్ రోడ్డుషోకు ప్రజలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ తక్కెళపల్లి రవీందర్‌రావు, దిండిగల రాజేందర్, సిలివేరు సత్యనారాయణ, ఎస్. రంగానాద్, పరుచూరి వెంకటేశ్వరావు, శీలం రమేష్, రేణుక, వల్లాల మంగమ్మ, తదితరులు ప్రసంగించారు.



మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి కవిత





కార్యక్రమంలో మాట్లాడుతున్న కేసీఆర్



సభకు హాజరైన ప్రజలు



అభివాదం చేస్తున్న అభ్యర్థులు నామా, కవిత

అమ్మ-ఆదర్శ పాఠశాలలకు నిధులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

దుమ్ముగూడెం ఏప్రిల్ 30: ఈ నెల 25న అమ్మ-ఆదర్శ పాఠశాలలకు నిధుల కొరత కథనం ‘ఆంధ్రజ్యోతి’లో ప్రచురితమైన విషయం తెలిసిందే. స్పందించిన కలెక్టర్ డీఈవోతో మాట్లాడి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ పనుల కోసం అమ్మ-ఆదర్శ పథకంలో మంజూరైన నిధుల్లో 25 శాతం హెచ్ఎం, ఎస్జీ గ్రూపు బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు.

చర్లలో పీవో పర్యటన

చర్ల, ఏప్రిల్ 30: చర్ల మండలంలోని లెలిన్ కాలనీలో ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ పర్యటించారు. లెలిన్ కాలనీకి చెందిన ఓ గిరిజన రైతు కొద్ది రోజుల క్రితం తన పొలం వాలుగా ఉండి చేపల పెంపకానికి వీలుగా ఉందని తనకు ఆర్థిక సాయం చేస్తే చేపల పెపకం చేసి కుటుంబాన్ని పోషించుకుంటానని పీవోకు వనితి పత్రం అందజేశాడు. దీంతో మంగళవారం పీవో లెలిన్ కాలనీ గ్రామానికి చేరుకుని రైతు పొలాన్ని పరిశీలించారు. గిరిజన రైతులతో మాట్లాడారు. చేపల చెరువు నిర్మాణంకు నిధులు మంజూరు చేస్తామని, జాగ్రత్తగా చేపల పెంపకం చేపట్టాలని పీవో సూచించారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

పాల్వంచ, ఏప్రిల్ 30: అనుమానాస్పద స్థితిలో యవకుడు మృతి చెందిన సంఘటన పాల్వంచ మండలంలో మంగళవారం వెలుగుచూసింది. పెళ్లైన నెల రోజులకే ఊరి శివారులోని అడవిలో చెట్టుకు ఉరి వేసుకుని యువకుడు మృతి చెంది ఉండటాన్ని గుర్తించారు. కుటుంబ సభ్యులు, స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో రంగప్రవేశం చేసిన పోలీసులు ప్రాథమిక విచారణ చేసి మృతదేహాన్ని పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసుల కథనం ప్రకారం మండల పరిధిలోని బంజర గ్రామ పంచాయతీలోని చిరుతనపాడు గ్రామానికి చెందిన పద్దం ఉంగా(21) లక్ష్మీదేవిపల్లి గ్రామ పంచాయతీలోని కొత్తూరుకు చెందిన ఉంగిని నెల రోజుల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఈ విషయంలో కుల పెద్దలు అతనికి రూ.లక్షా యాభై వేల జరిమానా విధించారు. అందులో రూ.1.20వేలు ఉంగా చెల్లించాడు. అనంతరం ఈ నెల 26న ఉంగి అన్నలు మడివి అడమ, మడివి హిడ్మాలు ఉంగా ఇంటికి వచ్చి మిగిలిన డబ్బులు చెల్లించే వరకు తమ చెల్లిని తమ ఇంటి వద్దనే ఉంచుకుంటామని తమతో పాటు ఆమెను తీసుకెళ్లారు. ఎడబాటును భరించలేక ఉంగా వారిని అనుసరించి ఉంగి పుట్టింటికి తాను కూడా వెళ్లాడు. కానీ ఆమెను అక్కడ ఉంచడం ఇష్టం లేక అడమ, హిడ్మాలు ఆమెను చంద్రుగొండ మండలంలోని మద్దూరు తీసుకెళ్లడానికి సిద్ధపడ్డారు. అదే సమయంలో ఉంగి వారితో విభేదించి తన అత్తారింటికి వచ్చేసింది. కానీ ఉంగా ఎంతకూ ఇంటికి రాలేదు. అప్పటి నుంచి ఉంగా వస్తాడని ఎదురుచూసి అతని ఆచూకీ కోసం వెతికారు. ఎంతకూ తెలియకపోవడంతో సోమవారం సాయంత్రం ఉంగా తండ్రి తన కుమారుడు కనిపించడం లేదని రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సోమవారం ఉదయం ఉంగా కుటుంబ సభ్యులు స్థానికులతో ఊరి శివారులోని గుట్టల్లో వెతుకుతుండగా ఓ చెట్టుకు వేలాడి ఉంగా శవం కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. మిస్సింగ్ కేసు నమోదైన 24 గంటల్లోనే మృతదేహం బయట పడటంపై గ్రామస్తులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

వడదెబ్బతో కార్మికుడు మృతి

వడదెబ్బతో కార్మికుడు మృతి చెందిన సంఘటన పాల్వంచలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన చున్నీలాల్(55) కేటీపీఎస్‌లో పని చేస్తున్నాడు. మధ్యాహ్నం పని పూర్తి చేసుకుని న అతిగా మద్యం సేవించాడు. దీనికి తోడు ఎండ తీవ్రంగా ఉండటంతో వడ దెబ్బ తగిలి మృతి చెందాడు తోటి కార్మికులు గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు మృతిచెందాడని నిర్ధారించడంతో పోలీసులకు సమాచారం అందించారు. తోటి కార్మికుడు బాబూనాథ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ ఎస్ఐ బాణాల రాము తెలిపారు.

కేంద్ర బలగాల ఫ్లాగ్ మార్చ్

సుజాతనగర్, ఏప్రిల్ 30: పార్లమెంట్ ఎన్నికలు సమీ పిస్తున్న నేపధ్యంలో ప్రజలు తమ ఓటుహక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకునే విధంగా భరోసా కల్పించడం కోసమే ఈ ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్నట్లు చుంచుపల్లి సీఐ రాయల వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం సుజాతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాయకులగూడెం నుంచి సుజాతనగర్ మెయిన్‌రోడ్ సెంటర్ వరకు కేంద్ర పోలీస్ బలగాలతో పాటు, స్థానిక పోలీస్ సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా చుంచుంపల్లి సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడానికి అన్ని ఏర్పా ట్లు చేసినట్లు తెలిపారు. ముందస్తు ప్రణాళికతో క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌లలో కట్టుదిట్టమైన బందోబస్తుకు అవసరమైన సన్నాహాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జూలూరుపాడు సీఐ ఇంద్రసేనా రెడ్డి, సుజాతనగర్ ఎస్ఐ జుబేదా, అన్నపురెడ్డిపల్లి ఎస్ఐ చంద్రశేఖర్, జూలూరుపాడు ఎస్ఐ జీవన్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



సుజాతనగర్‌లో నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్

అశ్వాపురంలో..

అశ్వాపురం: త్వరలో జరనున్న లోక్ సభ ఎన్ని కల దృష్ట్యా ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా వారిలో విశ్వాసాన్ని పెం పొందించేందుకు మంగళవారం అశ్వాపురం పో లీసులు ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించారు. పోలీసు స్టేషన్ నుంచి అశ్వాపురం లో కేంద్ర సాయిద బలగాలతో కలసి ఫ్లాగ్ మార్చ్‌ను చేపట్టారు. ఈ కార్యక్రమంలో మణు గూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి, ఏడూళ్ల బ య్యారం సీఐ కరుణాకర్, మణుగూరు సీఐ సతీష్‌కుమార్, ఎస్ఐలు సురేష్, తిరుపతి రావు, వెంకటప్పయ్య, రాజేందర్, సీఆర్‌పిఎఫ్ డీఎస్పీ, సిబ్బంది, పోలీసు సిబ్బంది, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

రఘురాంరెడ్డి గెలుపును ఏ శక్తీ అడ్డుకోలేదు: కూనంనేని

కొత్తగూడెం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి మిత్రపక్షాల మద్దతుతో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రఘురామిరెడ్డి గెలుపును మతతత్వ శక్తులకు, దానికి పరోక్షంగా సహకరించే ఏ శక్తీ అడ్డుకోలేదని ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. పట్టణంలోని తాటిపల్లి రెసిడెన్సి సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన కాంగ్రెస్, సీపీఐ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజల కష్టాలు తెలిసిన కాంగ్రెస్, కమ్యూనిస్టులకు మాత్రమే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారని, వారి నమ్మకానికి అనుగుణంగా అభివృద్ధి చేస్తామన్నారు. బీజేపీకి కాని బీఆర్ఎస్‌కు కానీ రాష్ట్రంలో ప్రజాబలం లేదని, అంగ, అర్థబలంతో, సెంటిమెంటుతో సీట్లు సాధించేందుకు పాట్లు పడుతోందని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం నుంచి రఘురామిరెడ్డికి లక్షమెజార్టీ అందించే లక్ష్యంతో కాంగ్రెస్, కమ్యూనిస్టు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు తాళ్లూరి బ్రహ్మయ్య, కొత్వాల శ్రీనివాస్, కంచర్ల చంద్రశేఖర్, ఆళ్ల మురళీ, నాగ సీతారాములు, ఎడవల్లి కృష్ణ, కోనేరు సత్యనారాయణ (చిన్ని), జేవీఎస్. చౌదరి సీపీఐ జిల్లా నాయకులు ముత్యాల విశ్వనాథం, చంద్రగిరి శ్రీనివాసరావు, దుగ్గరాశి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, వి.పూర్ణచందర్‌రావు వాసిరెడ్డి మురళీ, భూక్యా దస్రు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కూనంనేని

భద్రాద్రి దేవస్థానానికి ఊరట

రూ.26.81 కోట్లకు ఆడిట్ అభ్యంతరాలు రద్దు

భద్రాచలం, ఏప్రిల్ 30: భద్రాచలంలోని సీతారామచంద్ర స్వామి దేవస్థానానికి గత మూడు దశాబ్దాలుగా పేరుకుపోయిన ఆడిట్ అభ్యంతరాలలో రూ.26.81,04,835 కు జిల్లా ఆడిట్ విభాగం పరిశీలించి రద్దు చేయటంతో ఊరట లభించింది. ఆడిట్ అభ్యంతరాలలో 2021-22 వరకు మొత్తం 1088 పేరాలకు గాను రూ 91,07,24,754 మొత్తానికి ఆడిట్ అభ్యంతరాలు ఉన్నాయి. ఇందులో 51 పేరాలకు గాను రూ 26,81,04,835 మొత్తానికి ఉన్న ఆడిట్ అభ్యంతరాలను జిల్లా ఆడిట్ విభాగం పరిశీలించి రద్దు చేయటం జరిగింది. గత దశాబ్దం క్రితం సుమారు రూ.రెండు కోట్లకు ఆడిట్ అభ్యంతరాలు రద్దు కాగా మళ్లీ ఇంత కాలానికి భారీ స్థాయిలో ఉన్న ఆడిట్ అభ్యంతరాలను పరిశీలించి రద్దు చేయటం జరిగింది. ఇదిలా ఉండగా దేవస్థానం ఆడిట్ అభ్యంతరాలను పరిశీలించి రద్దు చేయటానికి సహకరించిన రాష్ట్ర ఆడిట్ డిపార్ట్‌మెంట్ డైరక్టర్ ఎన్.వెంకటేశ్వరరావు, డీఏవో రాజు వారి సిబ్బందికి దేవస్థానం ఇవో ఎల్.రమాదేవి ధన్యవాదాలు తెలిపారు

గుడుంబా స్థావరాలపై దాడులు

కరకగూడెం, ఏప్రిల్ 30: మండలంలోని పలు గ్రామాల్లో కొత్తగూడెం టాస్క్‌ఫోర్స్, మణుగూరు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడి చేశారు. మండలంలో విచ్చలవిడిగా గుడుంబా స్థావరాలు, సారాయి అమ్మకాలు జరుగుతుండటంతో కరకగూడెంలో ‘గుప్పుమంటున్న గుడుంబా’ అని ఆదివారం ‘ఆంధ్రజ్యోతి’లో వచ్చిన కథనానికి స్పందించిన కొత్తగూడెం ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కరమ్ చంద్, మణుగూరు ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పలు గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 11 లీటర్ల సారాను, 550 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. మూడు కేసులు నమోదు చేసిన అధికారులు, ఆరుగురిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి తెలిపారు.


‘పది’లో త్రివేణి పాఠశాల ప్రభంజనం



విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 30: పదో తరగతి ఫలితాల్లో కొత్తగూడెంకు చెందిన త్రివేణి పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి సత్తాచాటారు. టాప్ గ్రేడ్లను సాధించి తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా కొత్తగూడెంలో త్రివేణి - కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ వివరాలను వెల్లడించారు. తమ విద్యార్థులు ఎస్ఎస్‌సీ గ్రేడుల్లో జీపీఏ ప్రకారం 10 పాయింట్లను 71 మంది సాధించారని తెలిపారు. ఇది గతంకంటే ఘనంగా సాధించామ న్నారు. అలాగే 9.8కి పైగా పాయింట్లను 149మంది విద్యార్థులు, 9 కి పైగా పాయింట్లు 538 మంది విద్యార్థులు సాధించారని అన్నారు. కొత్తగూడెం త్రివేణి హైస్కూల్‌లో 11 మంది 10 పాయింట్లు సాధించి కొత్తగూడెం త్రివేణి ఖ్యాతిని చాటిచెప్పారు. 23మంది 9.8పైగా పాయింట్లు, 39 మంది 9.7 పైగా పాయింట్లు, 94 మంది 9 పైగా గ్రేడ్ పాయింట్లు, 226 మంది 8 పైగా పాయింట్లు సాధించారని డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ తెలిపారు. కొత్తగూడెం పట్టణంతోపాటు జిల్లా, రాష్ట్రస్థాయిలో తన కంటూ ఒక ప్రత్యేకతను త్రివేణి కలిగి ఉందన్నారు. అనుభవం, అంకితభావం గల బోధనా సిబ్బంది ఉండటం వల్ల ఈ సంచలన విజయాలు సాధించడం సాధ్యమైందని పేర్కొన్నారు. విజయం సాధించిన విద్యార్థులకు త్రివేణి పాఠశాలల డైరెక్టర్స్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, గొల్లపూడి జగదీష్, సీఆర్‌వో కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వైవి. సురేష్, శ్రీనివాస్‌సింగ్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య అభినందనలు తెలిపారు.

‘లిటిల్ ఫ్లవర్స్’ విజయ కేతనం



ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

భద్రాచలం, ఏప్రిల్ 30: పదవ తరగతి వార్షిక ఫలితాలలో భద్రాచలంలోని లిటిల్ ఫ్లవర్స్ విజయకేతనం ఎగురవేసి, ఉమ్మడి జిల్లాలో అగ్ర స్థానంలో నిలిచినట్లు విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్‌బాబు, మాగంటి రమేష్‌బాబు తెలిపారు. విద్యార్థులు బిట్ల హాసిని 10 జీపీఏ, రేపాక నాగసాయి మోనిష్ 9.7 జీపీఏ, కోటగిరి దేవి ప్రసన్న 9.2 జీపీఏ, సేరు నాగ శ్రీవల్లి 9.2, బోడా జాహ్నవి 9.2, ఏనుక సాధ్విక్ 9, తిరువీజుల జస్విని 9, కుండమల్ల వర్షిత వర్ధిని 9 పాయింట్లతో 100 శాతం మంది లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల సమిష్టి కృషితో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు తిరుగులేని విజయాన్ని సాధించాయన్నారు. ఇక్కడ విద్యను అభ్యసించిన విద్యార్థులు పోటీ పరీక్షలలో కూడా అగ్ర స్థానంలో నిలుస్తున్నారని తెలిపారు.

‘గూడెం’లో 200 మంది కాంగ్రెస్‌లో చేరిక

చుంచుపల్లి/ ఏప్రిల్ 30: వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ ఆధ్వర్యంలో కొత్తగూడెం సుమారు 200ల మంది చుంచుపల్లి మండలంలోని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో మంగళవారం చేరారు. ముఖ్యంగా పార్టీలో చేరిన వారిలో బిఆర్ఎస్ నాయకులు ఉమ్మడి జిల్లా మాజీ టెలికాం మెంబర్ గుగులోత్ కృష్ణ, కారుకొండ మాజీ సర్పంచ్ మాలోత్ బలరాం, నాయకులు స్టీవెన్, లాజరస్, గణేష్, వెంకన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మున్సిపల్ కౌన్సిలర్

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 30: రెవెన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో మున్సిపల్ కౌన్సిలర్ ఎర్రమల్లెల శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీలో మంగళవారం చేరారు. సీపీఐ కౌన్సిలర్‌గా ఎన్నికైన గత శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తాజాగా మంత్రి సమక్షంలో కాంగ్రెస్ చేరారు